# పితృదేవోభవ

వీరపల్లె వీణావాణి

ఉదయం ఎనిమిదిన్నర దాటుతూ వుంది అంత వుదయం పూటే ఆకాశంలో సూర్యగోళం నిప్పులు చెరుగుతూ సాధించే కోడలి మీద విరుచుకుపడే అత్తయ్యలా మండిపడుతూ వుంది కాన్వెంటు చదువుల కోసం పిల్లల్ని మోసుకు వెళుతున్న రిక్షాలు నెలలు నిండిన గర్భవతుల్లా ఆ వీధిలో మందగమనంతో ముందుకు సాగిపోతున్నాయి

క్లాస్ రూముల్లో పాఠాలను వినడానికి కాకుండా, కాబోయే భర్తల ముందు పెళ్ళి చూపుల కోసం కూర్చోవడానికి వెళుతున్న వాళ్ళలా ముమ్మరంగా అలంకరించుకున్న కొందరు అమ్మాయిలు ఆ వీదిలో కాలేజీకి కదిలిపోతున్నారు గయ్యాళి అత్తయ్య ముందు ఏమాత్రం పెదవి విప్పని కోడలి పిల్లలా గాలి మౌనం పాటించింది

అదే వీధిలో సరిగ్గాఆ సమయంలో నే

పైన కప్పిన పెంకులన్నీ అమాంతం ఎగిరిపోయేలా ఓ పెంకుటింట్లోంచి గట్టి గట్టిగా కేకలు వినపడుతున్నాయి ఆ పెంకుటింటికి ఎదురుగా వున్న యిళ్ళలోని ఆడవాళ్ళు గబగబా వాకిళ్ళ దగ్గరకు వచ్చి నిలబడ్డారు వీధిలో వెళుతున్న వాళ్ళు కూడా చటుక్కున ఆగిపోయారు అందరూ అదే పనిగా ఆ పెంకుటింటి వేపు చూడసాగారు

ఈ ఇంట్లో నేను యింకో క్షణం కూడా వుండలేను ఇలాంటి యింట్లో ప్రాణాలతో వుండటం కంటే ఇంత విషం తాగి చావడం మేలు ఛీ ఛీ యిలాంటి బతుకు పగవాళ్ళకి కూడా వద్దు ఇది ఇల్లు కాదు యిదో నరకం యిది సంసారం కాదు యమకూపం – ఏడుపు రాకపోయినా పైటతో కళ్ళు తుడుచుకుంటూ గట్టిగా అంది అరుంధతి

ఉన్నమాటే చెప్పావు తల్లీ! నువ్వన్నట్టుగా నిజంగా యిది యిల్లు కాదు నరకమే నరకంలో కూడా యిలా ఎవరూ భయంకరమయిన చిత్రవధకు గురికారనుకుంటాను – అన్నాడు రామస్వామి

అంటే ఏమిటి మీ ఉద్దేశ్యం? ఈ యింట్లో మిమ్మల్ని నేనేదో చిత్రహింస పెడుతున్నాననేగా అప్పటికి మీరేదో సామ్యులైపోయినట్టు నేనొక బ్రహ్మ రాక్షసినై పోయినట్టు – గయ్యిమంది అరుంధతి

ఎవరు ఎలాంటివారనే సంగతి వాళ్ళ అంతరాత్మలకే తెలుసు యిప్పుడు ప్రత్యేకంగా చెప్పుకోడం ఎందుకు? ఒకర్ని అనడమెందుకు? యింతకూ నా రాత బాగలేదు – రామస్వామి అన్నాడు

ఆ మాట నేననుకోవాలి నా రాతే సరిగ్గా వున్నట్లయితే యిలాంటి కొంపకు కోడలిగా ఎందుకొస్తాను? అర్థమైన వాళ్ళందరిచేత యిలా మాట లెందుకు పడతాను? – గట్టిగా అరిచింది అరుంధతి

ఈ అర్థమైన వాడు లేకుండా వున్నట్లయితే అనాడు నువ్వీ యింట్లో కోడలిగా అడుగు పెట్టి వుండేదానివి కావు

అదే జరిగివుంటే ఎంతో బాగుండేది అప్పుడు నాకు ఈ పీడ వుండేది కాదు – అరుంధతి అంది

ఇది ఒకనాడు దేవాలయం లాంటి సంసారం యిప్పుడు ఎవరివల్ల ఈ సంసారానికి పీడ చుట్టుకుందో ఈ సంసారాన్ని ఎవరు యిలా వల్లకాడుగా మార్చారో నీకు తెలియందేమీ కాదు ఒకప్పుడు యిదే యింట్లో మనుషుల మధ్య గాఢమైన అనుబంధాలూ, ఆత్మీయతలూ వుండేవి కానీ అవన్నీ అవన్నీ చెప్పడం ఆపి కోడలి వేపు చూశాడు రామస్వామి

అవన్నీ పిల్లలు యిసుక తిన్నెల మీద కట్టుకునే పిచ్చుక గూళ్ళలాగా ఎవరి రాకతో విచ్ఛిన్నమై పోయాయో నిప్పుల మీద పడ్డ నీటి బిందువుల్లా ఆ అనుబంధాలు ఎవరి కారణంగా స్వరూపం లేకుండా ఆవిరై పోయాయో నాకు బాగా తెలుసు తల్లీ! తండ్రీ కొడుకుల మధ్యగల అనుబంధాన్ని తెంప ప్రయత్నించే నువ్వు ఓ విషయం గుర్తుంచుకో కోడలి స్థాయి దాకే నీ జీవితం స్తంభించి పోదు రేపు నువ్వు మరో కోడలికి అత్తయ్య అవుతావు

అమ్మో అమ్మో చూశారా చూశారా మీ నాన్న ఎన్నేసి మాట లంటున్నాడో! ఏమండీ పలకరు? మీ నోరు మూగబోయిందా? అసలు మీరిచ్చిన అలుసువల్లే గదా ఆయన యిన్నేసి మాట లంటున్నాడు ఒక మామయ్య కోడలిని యింత చులకనగా మాట్లాడుతున్నాడంటే తప్పు ఆయనది కాదండీ! కట్టుకున్న వాడి చేతగానితనానిది

గట్టిగా అరుస్తూ రెండు చేతులతోనూ ఎదను బాదుకుంటూ రఘుపతి ముందుకొచ్చింది అరుందతి

నేనీ వెదవ సంసారం చెయ్యలేను ఈ కొంపలో యిక బతకడం నా వల్ల కాదు నేను ఏ నుయ్యో గొయ్యో చూసుకుంటాను చేతగాని మగాడికి భార్యగా పడివుండడం కంటే బావిలో పడి చావడమే నయం అసలు తండ్రుల ముందు చవటలుగా పడివుండే కొడుకులకు పెళ్ళిళ్ళూ పెళ్ళాలూ ఎందుకు? అంటూ గొంతు చించుకుని అరవసాగింది అరుంధతి

నువ్వు చాలా సమర్థురాలివి తల్లీ! నిప్పుకంటే చాలా శక్తివంతమైన మాటలతో తండ్రీ బిడ్డల వాత్సల్యాన్ని తగలబెట్ట గలవు కత్తి కంటే పదునైన మాటలతో ఓ కొడుకులోని తండ్రిపై గల మమకారాన్ని ముక్కలు ముక్కలుగా ఒకే దెబ్బతో నరికి పారెయ్య గలవు'– అన్నాడు రామస్వామి

ఆయన ఆ మాట అనగానే

అరుంధతి నిప్పు తొక్కిన కోతిలా అటు యిటు ఎగురుతూ, మున్సిపాలిటీ సైరన్‌ను అధిగమించే స్థాయిలో మామయ్య అయిన రామస్వామి మీద కేకలు వెయ్యడం మొదలెట్టింది రామస్వామి కూడా మధ్య మధ్య కోడలితో పాటు కాస్త మెల్లగా శృతి కలప సాగాడు

ఈ తతంగం అంతా ఆ పెంకుటింటి వరండాలో నే జరుగుతూ వుంది ఆ యింటికి ముందు కాంపౌండ్ వాల్ లేదు అందువల్ల ఆ యింటి వరండాలో ఏం జరిగినా అది ఎదురిళ్ళ వారికీ ఆ వీధిలో వెళుతున్న వారికీ ఏ అడ్డంకూ లేకుండా స్పష్టంగా అగుపిస్తుంది

అరుందతి గొంతుతో పరిచయం లేనివాళ్ళు ఆ వీదిలో ఎవరూ వుండరనడం అతిశయోక్తి కాదు

అరుందతి కంటే ఆవిడ గొంతుకే ఆ వీధిలో చాలా మంది బయపడతారు గయ్యాళితనం అనేది ఆవిడకు శ్రీరామరక్ష అరుంధతికి బాగా తెలిసిన విద్య ఒకటే అది పోట్లాడడం అందులో ఆవిద అందె వేసిన చేయి వాళ్ళ పక్కవాటాలో అద్దెకు దిగిన వాళ్ళెవ్వరూ మూడు నెలలు దాటి ఒక్క రోజు కూడా వుండలేదు అర్జునుడికి గాండీవం లాంటిది అరుంధతికి తన నోరు

ఆ యింటి వరండాలో అప్పటివరకు ఓ పాత కుర్చీలో కూలబడి ఆవాళ్టి వార్తా పత్రికను తన ముఖానికి అడ్డంగా పెట్టుకుని అందులోని హెడ్ లైన్సు చదువుకుంటున్న పాతిక సంవత్సరాల రఘుపతి అక్కడ జరుగుతున్న ఆ రభసను యిక భరించలేక చేతుల్లోని ఆ న్యూస్ పేపర్‌ను అక్కడే విసురుగా పడేసి కుర్చీ లోంచి కొద్దిగా తలెత్తి చూశాడు

ఎదురిళ్ళ వాకిళ్ళ దగ్గర నిలబడి తన యింటి వరండా వేపు అదేపనిగా చూస్తున్న అమ్మలక్కలు వీధిలో గుంపులు గుంపులుగా నిలబడి యిటువేపే తలలు తిప్పి చూస్తున్న వాళ్ళు వీళ్ళందరూ అగుపించడంతో రఘుపతికి నిజంగా తలకొట్టేసినంత పనైంది

ఆ యింట్లో తన తండ్రికీ భార్యకూ మధ్య ఆ రకమయిన కీచులాట ఎప్పుడూ వుండేదే రఘుపతికి యివాళ అది కొత్త గాదు కానీ యివాళ ఆ కీచులాట శృతిమించి రాగాన పడింది పైగా చుట్టు పక్కల అందరూ చూస్తున్నారు రఘుపతికి అమితంగా కోపం పుట్టుకొచ్చింది

తన తండ్రిపట్ల రఘుపతికి మొదట్లో ఎంతో గౌరవం అబిమానాలుండేవి అయితే భార్య ప్రబోదాల ప్రభావంతో ఆ గౌరవం, అబిమానాలూ క్రమంగా మధ్యాహ్నపు ఎండలోని మంచుగడ్డల్లా కరిగి పోయాయి పైగా రఘుపతికి తన తండ్రి పట్ల ఒక నిరసన భావం కూడా ఏర్పడి పోయింది

తమ సుఖమయ జీవితానికి ముసలివాడైన రామస్వామి ఆ యింట్లో ఓ పెద్ద అడ్డంకులా

భావించారు రఘుపతి,అరుంధతి ఆ రకమైన భావన రఘుపతి మనస్సులో ఎప్పుడైతే పడిందో అప్పటి నుండి తండ్రి మీద రఘుపతికి ద్వేషభావం కూడా ఏర్పడి పోయింది

పైగా రామస్వామి వల్ల ఆ కుటుంబానికి ఖర్చు తప్ప, పైసా రాబడి లేదు ఈ నాగరిక సమాజంలోని మానవ సంబంధాలు చాలావరకు కేవలం ఆర్థిక సంబంధాల పునాదులపై నిర్మించు కున్నవే చివరికి తండ్రీ బిడ్డల మధ్య వుండే అనుబంధం కూడా వ్యాపారపు రంగును పులుముకొంది


పైసా సంపాదించడం చేతకాదు కానీ కుంబకర్ణుడిలా మెక్కడం మాత్రం చేతనవుతుంది – అరుంధతి మాటల్లో ఆర్థికపు వాసన

ఛీ నువ్వు ఆడదానివి కావు నీకంటే మృగం నయం అదైనా

రామస్వామి నోట్లోంచి ఆ మాట పూర్తిగా బయటకు రాకముందే, నాన్నా! అంటూ పులిలా గాండ్రిస్తూ కుర్చీలోంచి పైకి లేచాడు రఘుపతి అతని కేక విని అతని రెండేళ్ల కొడుకు జడుసుకుని ఏడుపుమంటూ విద్యాసాగాడు రఘుపతి కళ్లల్లో తన తండ్రిమీద ఆకాశమంత అసహ్యం . అతని గుండెల నిండా సముద్రమంత నిరసన భావం

నీ వల్ల నాకు యీ యింట్లో ఒక్క క్షణం కూడా సుఖశాంతులు లేకుండా పోతున్నాయి. నీ మూలాన నరకయాతన రోజూ నేను అనుభవిస్తున్నాను యింకా ఎన్నాళ్ళు నాకీ శిక్ష? నువ్వుబ్రతికి వుండడం వల్ల నేను రోజూ చస్తున్నాను నువ్వు చచ్చిన రోజున గానీ నాకు సుఖం లభించదు – కొడుకు మాటలు విని కొయ్యబారి పోయాడు రామస్వామి

బ్రతకడానికి ఎక్కువ మార్గాలు లేకపోయినా ఈ దేశంలో చావడానికి మాత్రం బోలెడన్ని మార్గాలున్నాయి అందులో నువ్వూ ఏదో ఓ మార్గం అనుసరించి చావరాదూ? నువ్వు చచ్చిన రోజున అమితంగా ఏ:నాడూ సంతోషించనంత ఎక్కువగా సంతోషిస్తాను నా ఈ ఏడుపు, ఈ బాద కేవలం నువ్వు బతికున్నందుకే – అన్నాడు రఘుపతి



రామస్వామి తన కొడుకు కళ్లలో నీళ్ళు తిరగడం చూసి శిలాప్రతిమై పోయాడు ఏ కొడుకైనా తన తండ్రి పరమపదిస్తే ఆ పితృ వియోగ బాధను భరించలేక కన్నీళ్ళు పెట్టుకుంటాడు కానీ తన కొడుకు మాత్రం పితృవియోగం సంభవించనందుకు కన్నీళ్ళు పెట్టుకుంటున్నాడు ఇది మానవజీవిత చరిత్రలో అపూర్వమైన అంశం

ఇది విశ్వాసం ఏ కోశానాలేని ఒక ఔరసపుత్రుడు జీవన కావ్యంలో లిఖిస్తున్న సరికొత్త ఆశ్వాసం

ఇన్నాళ్ళూ ఎలాగో భరించాను. ఇక నావల్ల కాదు నువ్వు నా ఇంట్లోంచి వెళ్ళిపో 'నావి' అని నువ్వనుకొన్న వస్తువులు ఈ ఇంట్లో ఏవైతే వున్నాయో వాటన్నింటినీ పట్టుకెళ్ళిపో నేను సుఖంగా బతకాలనుకుంటే కన్నీళ్ళు పెట్టుకోకూడదనుకుంటే నాన్నా' మళ్ళీ ఎప్పుడూ ఈ ఇంటి ఛాయలకు రాకు – అనేసి రఘుపతి ఇంట్లోకి వెళ్ళిపోయాడు

అశనిపాతంలాంటి ఆ మాటలు తన పితృ హృదయంపై పచ్చల పిడిబాకుల్లా గుచ్చుకోగా రామస్వామి వెంటనే తేరుకోలేకపోయాడు తన రక్తంలోని రక్తం తన ప్రాణం తన ఊపిరిలో ఊపిరి ఇవాళ తనను ఇంట్లోంచి గెంటేస్తూ వుంది భర్త భార్య గర్భంలో పుత్రుడిగా పుడతాడనే మాట సత్యమేనా? రామస్వామి మనసులో ఇదో శేష ప్రశ్న

వరండాలోంచి మెల్లగా ఇంట్లోకి నడిచాడు రామస్వామి ఆ ఇంట్లో చెక్కమీద పడివున్న పాత గొడుగును చేతికి తీసుకుని, దుమ్ము దులిపాడతడు ఈ ప్రపంచంలో కొంతమంది కొన్ని జడపదార్థాలతో కూడా ఒక అవినాభావ సంబంధం ఏర్పరుచుకుని ఉంటారు రామస్వామికీ ఆ గొడుగుకూ మధ్య అలాంటి సంబంధమే వుంది

రఘూ! కేవలం నేను బతికి వుండడంవల్ల నీకు ఈ బాధ, ఈ కన్నీళ్ళని అంటున్నావు నీ పిచ్చిగానీ నాకింకా జీవమెక్కడ వుందిరా? మీ అమ్మ ఏనాడైతే వల్లకాటికి వెళ్ళిపోయిందో ఆనాడే నేను మానసికంగా చచ్చిపోయాను మీ అమ్మతో పాటే నా జీవమూ వెళ్ళిపోయింది ఇన్నాళ్ళూ ఈ ఇంట్లో మీ మధ్య వున్నది కేవలం కదులుతున్న ఒక శవం అంతే అంతేరా– కొడుకు వేపు చూసి అన్నాడు రామస్వామి

రఘుపతి బదులు పలకలేదు

ఒరేయ్ 'నావి' అని నేను అనుకున్న వాటినన్నింటినీ ఈ ఇంట్లోంచి పట్టుకెళ్ళిపొమ్మని చెప్పావు అయితే నాతో పాటు నువ్వూ బయలుదేరు – రామస్వామి అలా అనగానే రఘుపతి తలెత్తి ప్రశ్నార్థకంగా తండ్రివేపు చూశాడు

'ఈ ప్రపంచంలోకి నువ్వు ఎవరికి సంబంధించిన వాడివిగా వచ్చావో చెప్పు 'నావి' అని అనుకునే వాటిలో తండ్రికి సంబంధించిన బిడ్డ వుండడని నువ్వు భావించే పక్షంలో అదిగో ఆ పసివాడు నీకు

# పితృదేవో భవ

సంబంధించిన వాడు కాదు వాడిని నేను తీసుకెళ్ళిపోనా మరి – అంటూ తన మనమడి వేపు చేయి చూపెట్టాడు రామస్వామి

రఘుపతి పెదవి విప్పలేదు

'సరే నేను వెళ్ళిపోతున్నాను ఇదిగో ఈ ఇంట్లోంచి ఈ పాత గొడుగును మాత్రం పట్టుకు పోతున్నాను. ఎందుకో తెలుసా? ఇది కాస్త నీడ ఇస్తుంది కనుక – అన్నాడు రామస్వామి

ఒక్క క్షణం ఇద్దరి నడుమ నిశ్శబ్దం

ఒరేయ్ నీకు గుర్తుండక పోవచ్చు నీ పసితనంలో నువ్వు ఆరో తరగతి చదివే రోజుల్లో 'జనకుని పూజలం గదు ప్రసన్నుని చేయు నతండు పుత్రుడు' అని ఏనుగు లక్ష్మణ కవి అనువదించిన పద్యం నీ నోటికి రాకుండా వుంటే దాన్ని కంఠస్థం చేసుకుని వచ్చేంత వరకు ఇంట్లోకి రావద్దని నిన్ను ఇంట్లోంచి గెంటేశాను

రఘుపతికి ఆ సంఘటన గుర్తుకు రాలేదు

తర్వాత ఆ పద్యం నీ నోటికి వచ్చింది నీకు పద్యమైతే వచ్చింది గాని ఆ పద్యంలోని భావం మాత్రం నీ జీవితంలో ఆచరణకి రాలేదు ఆచరణకి వచ్చి వుంటే ఇప్పుడు నన్ను ఇంట్లోంచి గెంటేసేవాడివి కాదు సరే నేను వెళ్ళిపోతున్నాను వెళ్ళే ముందు నీ మంచి కోసం ఒక్క మాట నీ కొడుకు పెరిగి పెద్దవాడయ్యాక వాడు భార్యాలోలుడు కాకుండా చూడు ఈ ఇంటి కోడలి చరిత్ర పునరావృతం కాకుండా జాగ్రత్తపడు

ఆ మాట అనేసి చరచరా ఇంట్లోంచి వీధిలో కొచ్చి మెల్లగా నడవసాగాడు రామస్వామి ఆ వీధిలోని ఆడవాళ్ళంతా వెళ్ళిపోతున్న రామస్వామి వేపు సానుభూతి నిండిన కళ్ళతో చూడసాగారు మరికొంతమంది అరుంధతి యొక్క గయ్యాళితనం గురించి తండ్రిని ఇంట్లోంచి వెళ్ళగొట్టిన రఘుపతి నిర్దయ గురించి గుసగుసలాడుకోసాగారు

ఎండ దాటికి తట్టుకోలేక గొడుగును విప్పి, పైకెత్తి పట్టుకున్నాడు రామస్వామి ఆయనకు స్వాభిమానం ఎక్కువ జీవితంలో ఏనాడూ ఆయన తన స్వాభిమానాన్ని చంపుకోలేదు పాతికేళ్ళ క్రితం ఓ ప్రయివేట్ స్కూల్లో రామస్వామి పంతులుగా పనిచేశాడు

ఆ స్కూల్ మేనేజ్‌మెంట్‌కూ రామస్వామికీ మధ్య ఏవో గొడవలు వచ్చాయి మేనేజ్‌మెంట్‌కు భయపడుతూ బానిసలా జీవించడం రామస్వామికి ఇష్టంలేదు అందుకే స్వాభిమానాన్ని చంపుకోలేక

'వద్దు వద్దు' అంటూ ఎంతో మంది వారించినా వినకుండా పాతికేళ్ళ క్రితమే తను చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా ఇచ్చేశాడు రామస్వామి

తర్వాత ఏనాడూ ఆయన మళ్ళీ ఉద్యోగ ప్రయత్నం చెయ్యలేదు అప్పటికే వివాహితుడైన రామస్వామి కుటుంబ పోషణ కోసం ప్రయివేట్లు చెప్పడం మొదలుపెట్టాడు ఆ ప్రయివేట్ల ద్వారా ఆయన బాగా సంపాదించాడు ఓ పెంకుటిల్లు కట్టాడు కొడుకు రఘుపతిని చదివించాడు

నాలుగేళ్ల క్రితం రఘుపతికి ఉద్యోగం రావడంతోటే పెళ్ళి కూడా చేశాడు అరుంధతి కోడలిగా ఆ ఇంట్లోకి అడుగు పెట్టిన మూడు నెలలు తిరగక ముందే రామస్వామి భార్య కన్నుమూసింది భార్య వియోగంతో ఆయనకు తన రెండు చేతులూ పడిపోయినట్టయింది

అప్పటినుండి రామస్వామి మానసికంగా ఎంతో కృంగిపోయాడు పైగా వృద్ధాప్యం మీద పడుతూ వుంది మూడేళ్ల క్రితమే ప్రయివేట్లు చెప్పడం కూడా మానేశాడు ఆ కారణంగా ఆ ఇంటికి ఆదాయం కొంత తగ్గింది ఆ విషయం మనసులో వుంచుకుని కోడలు సాధించడం మొదలు పెట్టింది కొడుకు కూడా తనను విసుక్కోవడం, మందలించడం ప్రారంభించాడు

మెల్లగా నడుస్తున్నాడు రామస్వామి

'అపుత్రస్య గతిర్నాస్తి' అన్నారు అలా అన్నదెవరో కానీ తన కొడుకుల్లాంటి కొడుకులు కూడా ప్రపంచంలో వుంటారని తెలిస్తే బహుశా అలా చెప్పి వుండేవారు కాదేమో పుత్రులు లేనివారికి గతులుంటాయో వుండవో కానీ రఘుపతిలాంటి కొడుకులున్న తనలాంటి తండ్రులకు మాత్రం ఏ గతులూ వుండవు ఈ సత్యానికి తను సజీవ సాక్షి

చచ్చిన తరువాత ఎదురయ్యే 'పున్నామ నరకం' మాట ఎలావున్నా ఆ నరకాన్ని తన పుత్రుడు మాత్రం తనకు ఈ భూతలం మీదే చూపించ గలిగాడు గుణహీనుడైన కొడుకును కన్న తండ్రి కంటే దురదృష్టవంతుడు ఈ లోకంలో మరొకడుండడు అలాంటి కొడుకును కన్న తల్లికంటే గొడ్రాలు కూడా ఈ ప్రపంచంలో మరొకరుండరేమో

రామస్వామి మెల్లగా నడుచుకుంటూ ఆ టౌనుకు పడమటి వేపునున్న బాలాజీ కాలనీ దగ్గర వున్న సెంటర్ దగ్గరకు చేరుకున్నాడు అటూ ఇటూ వెళుతున్న వాహనాలతోనూ జనంతోనూ ఆ రోడ్డు చాలా రద్దీగా వుంది ఓ టీ కొట్టు ముందు నిలబడ్డాడు రామస్వామి

దేహము విజ్ఞానమూ బ్రహ్మోపదేశమిచ్చి
ఇహపరాలు సాధించే హితమిచ్చిన తండ్రిని
కనుగానని కామమున ఇలు వెడల నడిపితి
కనిపిస్తే కన్నీళ్లతో కాళ్ళు కడుగుతా నాన్నా నాన్నా!

అంతులేని పశ్చాత్తాపము అనంతమైన ఆవేదన ఈ రెండింటినీ మేళవించి, మూసపోసినట్టు గొంతులో ధ్వనింపజేస్తున్న ఘంటసాల పాత పాట ఆ టీ కొట్టులోని టేప్ రికార్డర్‌లోంచి గట్టిగా వినిపిస్తూ వుంది

తను ఎపుడో పాతికేళ్ల క్రితం చూసిన పాత సినిమాలోని పాట ఆ పాట వింటూ వుంటే రామస్వామి పెదవుల మీద చిరు దరహాసం పుట్టింది జీవితాలు వేరు, సినిమాలు వేరు

ఇప్పుడు తను దారం తెగిన గాలిపటం ఇప్పుడు

తను జీవితపు చీకటి రహదారిలో ఆత్మీయతాభిమానాల నేత్రాలను పోగొట్టుకున్న అంధుడు ఒంటరి పాంథుడు యింట్లోంచి వచ్చేసిన తను యిప్పుడు ఎక్కడికని వెళ్లాలి? తన గమ్యం ఏదో తనకే తెలియదు

ఆలోచించుకుంటూ ఫుట్‌పాత్‌పై పడమటి వేపుకు నడవసాగాడు రామస్వామి ఆయనకు కుడిచేతి వేపు అయిదడుగుల ఎత్తుగల ఒక పొడవాటి గోడ వుంది ఆ గోడ నిండా రకరకాల నినాదాలు కాలేజీ ఎన్నికల సమయంలో ఓట్ల కోసం రాయబడిన రకరకాల రాతలు

ఉన్నట్టుండి గాలి ఉధృతంగా వీచింది రామస్వామి చేతిలోని గొడుగు ఆ గాలికి హఠాత్తుగా జారి గాలిపటంలా గాల్లోకి ఎగిరిపోయింది రామస్వామి తల పైకెత్తి ఎగిరిపోతున్న గొడుగువేపే కన్నార్పకుండా చూడసాగాడు తారు రోడ్డు పక్కనగల అయిదడుగుల ఎత్తున్న గోడకు అటువేపు వెళ్లి పడిపోయిందా గొడుగు

ఏమాత్రం చెడిపోలేదు అది బాగానే వుంది

అక్కడే నిలబడి చుట్టూ కలయచూశాడు రామస్వామి

అక్కడంతా నిర్మానుష్యంగా వుంది నిశ్శబ్దం ఆ శ్మశాన సామ్రాజ్యాన్ని ఏకఛత్రాధిపత్యంగా ఏలుతూ వుంది అక్కడక్కడా ఎముకలూ, పుర్రెలు అజ్ఞాత లోకానికి వెళ్లిపోయిన మానవుల అవశేషాలవి

అదిగో అక్కడే సుభద్రను తగులబెట్టింది! తనను ఒంటరివాడిని చేసి అక్కడే కదా సుభద్ర బూడిదగా మారిపోయింది! తన జీవిత భాగస్వామి దేహాన్ని మాయం చేసిన స్థలం అదే గదా!

కన్నార్పకుండా అటు వేపే చూస్తున్న రామస్వామి వున్నట్టుండి వులిక్కిపడ్డాడు తగ్గు స్వరంతో ఎవరో శోకిస్తున్న చప్పుడు తన చెవుల్ని రిక్కించి జాగ్రత్తగా ఆలకించాడు రామస్వామి

తనది భ్రమకాదు వాస్తవమే యిక్కడ ఈ ప్రదేశంలో ఈ సమయంలో శోకించేదెవరు? అక్కడి నుండి మెల్లగా కొంత ముందుకు నడిచి చటుక్కున

'నమస్కారం మాస్టారూ' అన్నాడు గొంతు పెగల్చుకుంటూ


యివాళ మీ పరీక్షాఫలితాలు వచ్చాయి కదూ? – రామస్వామి అలా అడగ్గానే అవునన్నట్టు తల ఆడించాడా యువకుడు


ఫెయిలైతే మాత్రం యిలా ఏడ్వడమెందుకు బాబూ?

నేను ఫెయిల్ కాలేదు మాస్టారూ! యూనివర్సిటీ ఫస్ట్ వచ్చాను చూడండి – అంటూ ఆ యువకుడు పేపర్ అందుకుని తన నెంబర్ని చూపించడంతో రామస్వామి ఆశ్చర్యపోయాడు

అయితే నువ్వు ఏడుస్తున్నది ?

ఆరేళ్ల క్రితం చనిపోయిన మా నాన్న గుర్తొచ్చాడు నన్ను బాగా చదివించాలని ఆయన ఆశయం నాకు ట్యూషన్స్ పెట్టించేవాడు ఎనిమిదేళ్ల క్రితం నేను మీ దగ్గర ట్యూషన్ చెప్పించుకున్నాను బహుశా మీకు నేను గుర్తుండకపోవచ్చు ఆరేళ్ల క్రితం మరణించిన మా నాన్నను యిదిగో యిక్కడే దహనం చేశారు –




రామస్వామి వెంటనే పరుగులాంటి నడకతో కాస్త ముందుకు నడిచి ఆ గోడ చుట్టూ తిరిగి తన గొడుగు కోసం లోపలికి గబగబా ప్రవేశించాడు వ్యాపార దృక్పథాన్ని జీర్ణించుకున్న కోలాహల ప్రపంచానికి అతీతంగా వున్న ప్రశాంత ప్రపంచం అది జీవతైలం ఎండిపోయిన దేహాలను తనలో గర్భీకరించుకున్న శ్మశానవాటికది

ఇక్కడ బయటి ప్రపంచంలో లాగా ఏ హడావుడీ వుండదు పెలుపల వున్నన్ని పరస్పర విరుద్ధ సిద్ధాంతాలు యిక్కడ వుండవు ఎలాంటి కీచులాటలూ, కుట్రలూ, కుతంత్రాలూ, నిమ్నోన్నతాలూ మచ్చుకయినా యిక్కడ అగుపించవు యిది పక్షపాతం ఎరుగని పవిత్ర భూమి

వల్లకాడు మృతకళేబరాలకు గొప్ప తోడు

శాశ్వత విశ్రాంతి మందిరాల గూడు

దూరంగా ముళ్లపొద దగ్గర పడివున్న గొడుగును చేతిలోకి తీసుకొని గాలికి ఎగిరి వచ్చి పడడంవల్ల అది చెడిపోయిందేమోనని దాని వేపు ఆతృతగా చూశాడు రామస్వామి తన అదృష్టం ఆ గొడుగు

ఆగిపోయాడు రామస్వామి

అక్కడ ఓ ముళ్ల పొదకు అటు వేపు రెండు కాళ్ల మధ్య తలను పెట్టుకుని ఏడుస్తున్న ఓ యువకుడు కన్పించాడాయనకు ఆ యువకుడికి యిరవై ఏళ్లుంటాయి అతని ముందు అవాళ్టి న్యూస్ పేపరు వుంది 'బి. యస్సీ ఫైనలియర్ వాళ్ల పరీక్షా ఫలితాలు' అని హెడ్ లైనూ ఆ లైన్ క్రింద పాస్ అయినవాళ్ల నంబర్లు వున్నాయి

ఆ అబ్బాయిపై జాలేసింది రామస్వామికి

తనకు తెలుసు సున్నితమయిన మనసుగల విద్యార్థి పరీక్షల్లో ఫెయిలైపోతే తీవ్రమైన తాత్కాలిక వైరాగ్యానికి గురి అవుతాడు బాధని కన్నీళ్ల రూపంలో కుక్కుకుంటాడు ఏడ్వడానికి కూడా స్వేచ్ఛ లేక యిలా ఎవరికీ అగుపించని ప్రదేశంలో ఒంటరిగా కూర్చుని రహస్యంగా ఏడుస్తాడు రామస్వామి తన ముందుకొచ్చి నిలబడినట్టు ఆ యువకుడు గ్రహించలేదు

"బాబూ రామస్వామి అలా అనగానే . ఆ యువకుడు చటుక్కున తలెత్తి చూసి చేతి గుడ్డతో కళ్లు తుడుచుకుంటూ పైకి లేచి నిలబడి

చేత్తో చూపెట్టాడా యువకుడు

మా అమ్మ నా చిన్నతనంలోనే పోయింది తల్లి లేని లోటు రాకుండా పెంచాడు నాన్న నాకు తెలిసిన ఒకే ఒక దేవుడు మా నాన్న యివాళ నేను యూనివర్సిటీ ప్రథముడిగా పాసయ్యాను కానీ ఈ సంతోషకరమైన వార్తను వినిపించడానికి మా నాన్న లేడు యివాళ నాకు లక్షలకొద్దీ ఆస్తి వుంది కానీ తల్లితండ్రులను లేని వాడికంటే ఈ ప్రపంచంలో నిర్భాగ్యుడు ఎవరుంటారు చెప్పండి?

రామస్వామి అలాగే తదేకంగా ఆ యువకుడి వేపే చూడసాగాడు ఎప్పుడో చనిపోయిన తన తండ్రి కోసం ఆ తండ్రి బ్రతికి వుంటే బాగుండునని ఏడుస్తున్నాడీ యువకుడు బ్రతికివున్న తండ్రి చావనందుకు, ఆ తండ్రి బ్రతికి వున్నందుకు ఏడుస్తున్నాడు తన కొడుకైన రఘుపతి వీళ్లిద్దరూ ఒకే తరానికి, ఒకే కాలానికి, ఒకే సమాజానికి సంబంధించిన విభిన్నమయిన వ్యక్తులు యిద్దరికీ ఎంత తేడా! పితృ దేవో భవ అని అనుకోగలిగిన ఈ బిడ్డను కన్న తండ్రి ఎంతో అదృష్టవంతుడు అని మనసులో అనుకున్నాడు రామస్వామి □